సీఎం జగన్‌తోనే అభివృద్ధి..


హాజరైన ప్రజలు


మొయిదలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స

- ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే బడ్డుకొండ, ఎమ్మెల్సీ పెనుమత్స

నెల్లిమర్ల రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు అన్నారు. మండలంలోని మొయిదలో గురువారం జోరువానలో కూడా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెత్తందారుల వైపు చంద్రబాబు ఉంటే.. బడుగు, బలహీన వర్గాల వైపు సీఎం జగనన్న ఉన్నారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని చెప్పారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. జనసేన అభ్యర్థి ఇచ్చే బకెట్లు, డబ్బుకు ఆశ పడితే బంగారు భవిష్యత్ నాశనమవుతుందన్నారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములనాయుడు, మండలాధ్యక్షుడు చనమళ్ల వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యుడు పెనుమత్స సంతోష్‌బాబు, సర్పంచ్ అట్టాడ కృష్ణ, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

పనిచేస్తున్న ప్రభుత్వానికి మద్దతివ్వండి..


జోగిరాజుపేటలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు చనమళ్ల వెంకటరమణ

ప్రచార పర్వం

సంక్షేమ పాలన అందిస్తున్న ప్రభుత్వానికి మద్దతివ్వాలని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు చనమళ్ల వెంకటరణ, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు కోరారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు బడ్డుకొండ అప్పలనాయుడు, బెల్లాన చంద్రశేఖర్‌కు మద్దతుగా జోగిరాజుపేట, కొండవెలగాడలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 13న జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మత్స శ్రీనివాసరావు, మొయిద అక్కోజీ, తదితరులు పాల్గొన్నారు.

– నెల్లిమర్ల రూరల్

వైఎస్సార్‌సీపీని గెలిపించాలి..


ప్రచారం చేస్తున్న చిక్కాల తదితరులు

వైఎస్సార్‌సీపీ నెల్లిమర్ల అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడుకు మద్దతుగా ఆ పార్టీ నెల్లిమర్ల నగర పంచాయతీ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు గురువారం ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 12వ వార్డులో ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రోడ్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు మహంతి అప్పలనాయుడు, ఇడదీసి శ్రీనివాసరావు, ముడిమంచి రమణ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

– నెల్లిమర్ల

వైఎస్సార్‌సీపీతోనే సామాజిక న్యాయం


దల్లిపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మండలంలోని దల్లిపేట, సవరవిల్లి, ముంజేరు, సవరవిల్లి, భోగాపురం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు దల్లి శ్రీనివాసరావు, పూడిక నూకరాజు, పిడుగు రాంబాబు, పడాల శ్రీనివాసరావు, సుందర హరీష్, ఉప్పాడ విజయభాస్కరరెడ్డి, కొమ్మూరు సుభోషణరావు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరిగిందన్నారు. మే13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి బడ్డుకొండ అప్పలనాయుడుని ఎమ్మెల్యేగా, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు.

– భోగాపురం

ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

శృంగవరపుకోట: సార్వత్రిక ఎన్నికల సమరంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ గురువారంతో ముగిసింది. ఎన్నికల కమిషన్ తొలుత పోస్టల్ బ్యాలెటింగ్ కోసం మూడు రోజులు కేటాయించగా ఉద్యోగుల విన్నపం మేరకు మరో రెండు రోజులు గడువు పొడిగించింది. ఈనెల 5వ తేదీ నుంచి గురువారం వరకూ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసే అవకాశం కల్పించారు. నియోజకవర్గంలో 2,132 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉండగా 5వ తేదీన 563, 6వ తేదీన 787, 7వ తేదీన 477, 8వ తేదీన 192, 9వ తేదీన 48 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నట్లు ఆర్‌ఓ మురళీకృష్ణ చెప్పారు. అయిదు రోజుల్లో మొత్తం 2067 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోగా, 65 మంది తమ ఓటు హక్కును వినియోగించు కోలేదు. మొత్తంగా 95.65 శాతం ఓట్లు నమోదయ్యాయి.

అందరికీ మేలు..


ప్రచారంలో మాట్లాడుతున్న నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

డెంకాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలందరికీ మేలు జరిగిందని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని అమకాంలో ఏర్పాటు చేసిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. విద్యతో సమగ్రాభివృద్ధి జరుగుతుందని ఆశించిన ముఖ్యమంత్రి 'నాడు – నేడు' ద్వారా ప్రభుత్వ పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దారని తెలిపారు మహిళలు ఆర్థికంగా ఎదగాలన్న ఆకాంక్షతో రుణమాఫీ, అమ్మఒడి, తదితర పథకాల ద్వారా ఆర్థిక చేయూత అందించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, ఐటీ విభాగం ఇన్‌చార్జ్ బడ్డుకొండ మణిదీప్, వైఎస్సార్‌సీపీ నాయకులు బలసా అప్పారావు, రాంపిల్లి లోకేష్, దుర్గాసి ఆనంద్, కోటి, దిండి ధర్మ, నారాయణరావు పాల్గొన్నారు.

వెల్లువెత్తిన ప్రజాభిమానం

- జోరు వానలో పార్టీ శ్రేణుల్లో సడలని సంకల్పం
- వైఎస్సార్‌సీపీ మహార్యాలీకి విశేష స్పందన


జోరు వర్షంలో ర్యాలీలో పాల్గొన్న మహిళలు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: ప్రజాభిమానం వెల్లువెత్తింది. వైఎస్సార్‌సీపీ విజయనగరం నియోజకవర్గం ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా కేంద్రంలో తలపెట్టిన మహార్యాలీకి విశేష స్పందన లభించింది. నియోజకవర్గం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ర్యాలీ ప్రారంభం నుంచి ముగిసేంత వరకు వర్షం కురుస్తున్నా పార్టీ శ్రేణులు సడలని సంకల్పంతో ర్యాలీని ముందుకు నడిపించడం నూతనోత్సాహన్ని నింపింది. మేళ తాళాలు.. డప్పు వాయిద్యాలు.... పులివేషాలు... జై జగన్... జై కోలగట్ల నామ స్మరణతో స్థానిక వైఎస్సార్ జంక్షన్ వద్ద ప్రారంభమైన ర్యాలీ ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్, డాబాతోట, కన్యకా పరమేశ్వరి ఆలయం జంక్షన్, గంటస్తంభం జంక్షన్, మెయిన్ రోడ్, మూడు లాంతర్ల జంక్షన్, డీసీసీబీ రోడ్ మీదుగా కోట జంక్షన్ వరకు 2.5 కిలోమీటర్ల మేర జన నీరాజనాల నడుమ ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ర్యాలీలో భాగంగా అభిమానులు కోలగట్ల, బెల్లానలను పూలమాలలతో సత్కరించి నిండు మనస్సుతో ఆశీర్వదించారు.

కష్టపడి పనిచేయాలి..

అనంతరం కోట జంక్షన్ వద్ద జరిగిన బహిరంగ సభలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ.. రానున్న రోజులు అత్యంత కీలకమని ప్రతి ఒక్క వైఎస్సార్‌సీపీ అభిమాని కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 13న ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు ఎన్ని కల్లబొల్లి మాటలు చెప్పినా, మోసపూరిత హామీలు ఇచ్చినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. స్థానిక టీడీపీ నాయకులు ఇక్కడి ప్రజల ఓట్లతో పదవులు అనుభవించడం మినహా నియోజకవర్గానికి చేసిందేమీ లేదని ఎద్దేవాచేశారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ.. 30 ఏళ్ల పాటు రాజకీయంగా వివిధ పదవులు అనుభవించిన కేంద్ర మాజీమంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు విజయనగరం ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. కోలగట్ల హయాంలో విజయనగరం ఎంతో అభివృద్ధి చెందిందని కొనియాడారు. కార్యక్రమంలో నగర మేయర్ వి.విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ముచ్చు లయాయాదవ్, ఏఎంసీ చైర్‌పర్సన్ శశిభార్గవి, విజయనగరం ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ శెట్టివీర వెంకట రాజేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, పార్టీ మండల అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు సంగంరెడ్డి బంగారునాయుడు, కోలగట్ల కుమార్తె అల్లుడు డాక్టర్ సంధ్య, డాక్టర్ నాగాభిషేక్, వివిధ డివిజన్‌ల కార్పొరేటర్లు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి..


మాట్లాడుతున్న రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ లోకేశ్వరరెడ్డి

- రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ లోకేశ్వరరెడ్డి

పూసపాటిరేగ: వైఎస్సార్‌సీపీ విజయానికి రెడ్డిక కులస్తులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్కా లోకేశ్వరరెడ్డి కోరారు. గురువారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కృషి చేశారన్నారు. నవరత్నాలు పథకాల ద్వారా ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 134 బీసీ కులాలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని తెలిపారు. వెనకబడిన కులాల అభ్యున్నతికి కార్పొరేషన్ల ద్వారా 1360 కోట్లు ఖర్చు చేశారని చెప్పారు. మండలంలోని రోలు చప్పిడి, కిలుగుపేట, చొడువాడ, కోనాడ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఆయనతో పాటు రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్లు గాబు సూరప్పన్నరెడ్డి, రౌతు భాస్కర రెడ్డి, నుగ్గు శ్రీనివాసరెడ్డి, బోర చంద్రశేఖరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన తప్పనిసరి

- ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ అప్పలరాజు

విజయనగరం ఫోర్ట్: ఆరోగ్యమిత్రలు సమయపాలన పాటించాలని ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ ఉప్పు అప్పలరాజు అన్నారు. నగరంలోని గాయత్రి ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రిలో ఆరోగ్యమిత్రలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతిరోజూ ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స చేయించుకున్న రోగులను పరామర్శించి , వైద్యసేవలపై ఆరా తీయాలని సూచించారు. ఏమైనా సమస్యలుంటే వెంటనే తెలియజేయాలని తెలిపారు. ఆరోగ్యశ్రీ రోగులకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలన్నారు. సమావేశంలో టీమ్ లీడర్లు తుంపల్లి జనార్ధనరావు, భాను, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ అప్పలరాజు

ఓటేసిన 1760 మంది ఉద్యోగులు

నెల్లిమర్ల: ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగుల కోసం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 92 శాతం నమోదైంది. నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల విధుల్లో పాల్గొనబోయే ఉద్యోగులు మొత్తం 1906 మంది ఉండగా, 1760 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు. చివరి రోజు గురువారం 23 మంది ఓటు వేశారు. పోస్టల్ బ్యాలెట్ కోసం ఈ నెల 5వ తేదీ నుంచి 9 వరకు ఐదు రోజుల పాటు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. నెల్లిమర్ల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం. నూకరాజు ఆధ్వర్యంలో సిబ్బంది పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఫెసిలిటేషన్ సెంటర్‌లో సౌకర్యాలు కల్పించారు. ఇదిలా ఉంటే హోమ్ ఓటింగ్‌కు సంబంధించి నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 24 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.

జగనన్న హయాంలోనే..

మత్స్యకారులకు సముచిత స్థానం

- వైఎస్సార్‌సీపీ ఐటి వింగ్ ఇన్‌చార్జ్ బడ్డుకొండ మణిదీప్‌నాయుడు


మాట్లాడుతున్న బడ్డుకొండ మణిదీప్‌నాయుడు

పూసపాటిరేగ : సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మత్స్యకారులకు సముచిత స్థానం కల్పించారని వైఎస్సార్‌సీపీ ఐటీ వింగ్ ఇన్‌చార్జ్ బడ్డుకొండ మణిదీప్‌నాయుడు అన్నారు. మండలంలోని చింతపల్లిలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు.అనంతరం మణిదీప్‌నాయుడు మాట్లాడుతూ, దగాకోరు చంద్రబాబును ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. అధికారం దక్కించుకోవడానికి బాబు అండ్ కో టీమ్ తప్పుడు ప్రచారంతో ప్రజలన మభ్య పెడుతోందని ఆరోపించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో ఒక్క పథకం కూడా ఆపలేదని.. ఇది జగనన్న విశ్వసనీయతకు నిదర్శనమన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేసే ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీయేనని స్పష్టం చేశారు. జనబలం ఉన్న జగనన్నను ఎదుర్కొనేందుకు అన్ని పార్టీలు కూటమిగా జత కట్టాయని, అయినా ప్రజలు విశ్వసించడం లేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల ప్రభుత్వమని చెప్పారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని సీఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు మహంతి జనార్ధనరావు, బర్రి చినఅప్పన్న, పట్టిరెడ్డి అప్పడుదొర, బర్రి దాసు, అల్లాడ రమేష్, ఎన్. సత్యనారాయణరాజు, కోట్ల రఘు, తదితరులు పాల్గొన్నారు.